
# పాఠం 6



## ఒక్క బోధనాంశం

***సృష్టికర్తయైన దేవుడు తన ప్రజలను కాపాడతాడు***

## బైబిలు కథ

***సృష్టికర్తయైన దేవుడు తన ప్రజలను కాపాడతాడు అని బోధించే కథను ఉపయోగించండి***

సృష్టికర్తయైన దేవుడు తన ప్రజలను కాపాడతాడు

**శుభవార్త కథాపుస్తకం మూడు.** 22-27 పేజీలు. *దుష్టుడైన రాజు.*

*శుభవార్త కథాపుస్తకం* మూడునుండి 'దుష్టుడైన రాజు' కథను పిల్లలకు చెబుతూ పిల్లలతో కథని నాటకంగా ప్రదర్శించండి.


**నటులు:** కథకుడు, నాటకం దర్శకుడు (ఉపాధ్యాయులైన మీరు). దుష్టుడైన రాజు (పిల్లల్లో ఒకరు). మోషే (పిల్లల్లో ఒకరు). అహరోను (పిల్లల్లో ఒకరు). ముగ్గురు గారడీవాళ్ళు (పిల్లల్లో ముగ్గురు). సృష్టికర్తయైన దేవునికి పాడే పిల్లలు. (నాటకంలో పాత్రధారులుగా లేని పిల్లలందరూ).

దుష్టుడైన రాజును ముందుకు కూర్చోమని చెప్పండి. పిల్లల ముందున్న స్థలం దుష్టుడైన రాజు రాజభవనం అని వివరించండి. దుష్టుడైన రాజు రాజమందిరంలోకి పిల్లలకు ప్రవేశ అనుమతి లేదు. అయినప్పటికీ, మోషే అహరోనులను పిల్లలు చూడగలిగేటట్లుగా మోషే, అహరోనులను పిల్లలవైపున నిలబడమని చెప్పండి. దుష్టుడైన రాజుగారి ముగ్గురు గారడీవాళ్ళను దుష్టుడైన రాజు రాజభవనంలో దుష్టుడైన రాజు వెనుక నిలబడమని చెప్పండి.

పిల్లలందరికీ నాటకంలో నటించటానికి ఏదో ఒక పాత్ర ఉంటుంది. మీరు కథను చదివి చెబుతూ ఉండగా కథననుసరించి వస్తున్న నటులను చూపెడుతూ, పిల్లలకు దర్శకత్వం వహించండి. పిల్లలు ఆ పాత్రధారి ఏం చేస్తూ, ఏం చెబుతాడో వినాలి. కథలో ఆ పాత్ర చేసినదాన్ని, చెప్పినదాన్ని ఆ తర్వాత పిల్లలు చేస్తూ, చెప్పాలి.

*ఉదాహరణ:* కథను 2-3 పేజీలు చదివి, చెప్పండి. మీరు (ఉపాధ్యాయుడు) చదివి, 'సృష్టికర్తవైన దేవా! దయచేసి మమ్మల్ని రక్షించు', అని పిల్లలు చెప్పడం నేను వింటున్నాను' అని చెప్పిన తర్వాత ఆపి, నాటకంలో సృష్టికర్తయైన దేవునికి  పాడే పిల్లలవైపు చూపించండి. సృష్టికర్తయైన దేవునికి పాడుతున్నట్లు నటిస్తున్న పిల్లలు, 'సృష్టికర్తవైన దేవా! దయచేసి మమ్మల్ని రక్షించు' అని చెబుతారు.

# పాఠం 6



*ఉదాహరణ:* కథను 4-6 పేజీలు చదివి, చెప్పండి. మీరు (ఉపాధ్యాయుడు) చదివి, 'మోషే మండుతున్న ఒక చెట్టువైపు చూస్తుండటం నేను చూస్తున్నాను' అని చెప్పిన తర్వాత ఆగి, మోషే పాత్రను వేస్తున్న పిల్లవానివైపు చూపించండి. అప్పుడు మోషేగా నటిస్తున్న పిల్లవాడు మండుతున్న చెట్టువైపు ఆశ్చర్యంగా చూస్తున్నట్లు నటిస్తాడు.

ప్రతిసారి ఆపి, నాటకంలో ఆ పాత్రను వేస్తున్న వ్యక్తివైపు చూపిస్తూ, కథను చదవటం, చెప్పటం కొనసాగించండి. కథలో ఆ పాత్రను వేస్తున్న వ్యక్తి ఏం చెబుతాడో, ఏం చేస్తాడో వాటిని పిల్లలందరూ చేయాలి.

1, 2, 3 నాటకం ప్రారంభించండి...

కథను చదవటం, చెప్పటం, నటించటం పూర్తయిన తర్వాత, పిల్లల్ని కథను గురించిన ప్రశ్నలను అడగండి. ఒక పిల్లవాడు తప్పు జవాబును ఇస్తే, మంచిగా ప్రయత్నించావు, అయితే ఆ జవాబుకోసం కాదు నేను చూస్తున్నది అని ప్రోత్సహించండి. ఒక పిల్లవాడు సరైన జవాబును ఇస్తే, ఔను! బాగా చెప్పావు! అని చెప్పండి. ఒక పిల్లవాడు సరైన జవాబును చెప్పేవరకూ మీరు అదే ప్రశ్నను అడుగుతూ ఉండండి.

మీరు అడగదగిన కొన్ని ప్రశ్నలు ఇక్కడ ఉన్నాయి.

సృష్టికర్తయైన దేవుడు తన ప్రజలను కాపాడతాడు

**దుష్టుడైన రాజు ఎవరిని ద్వేషిస్తాడు?**
సృష్టికర్తయైన దేవునికి పాడే ప్రతి ఒక్కరినీ.

**సృష్టికర్తయైన దేవుడు దుష్టుడైన రాజు దగ్గరికి తన ప్రజల్ని స్వేచ్ఛగా వెళ్ళనీయమని చెప్పటానికి ఎవరిని పంపాడు?**
మోషేను, అహరోనును.

**సృష్టికర్తయైన దేవుడు అహరోనుకు ఏమి చెప్పాడు?**
నీ చేతికర్రను కింద పడవేయమని.

**అహరోను ఏమి చేశాడు?**
అహరోను తన చేతికర్రను కింద పడవేశాడు.


**అహరోను చేతికర్ర ఏమైంది?**
అహరోను చేతికర్ర పాముగా మారింది.

# పాఠం 6





**సృష్టికర్తయైన దేవుడు తన ప్రజలను మరణంనుండి కాపాడడానికి వారికి ఏమి చెయ్యమని చెప్పాడు?**
ఇళ్ళ ద్వారబంధాలమీద గొర్రెపిల్ల రక్తాన్ని పూయండి అని.



x2

**ఈ కథనుండి మనం ఏమి నేర్చుకుంటున్నాం?**
మనం సృష్టికర్తయైన దేవునితో మాట్లాడినప్పుడు ఆయన వింటాడు.
సృష్టికర్తయైన దేవుడు తన ప్రజలను కాపాడతాడు. సృష్టికర్తయైన దేవుడు తన ప్రజలను రక్షిస్తాడు.

## అభినయ పాట

***సృష్టికర్తయైన దేవుడు తన ప్రజలను కాపాడతాడు అని బోధించే అభినయ పాటను ఉపయోగించండి***

శక్తి, శక్తి, అద్భుతాలు చేయు శక్తి
గొర్రెపిల్ల రక్తంలో శక్తి గలదు

శక్తి, శక్తి, అద్భుతాలు చేయు శక్తి
గొర్రెపిల్ల రక్తంలో శక్తి గలదు

## లక్ష్యపాఠం

***సృష్టికర్తయైన దేవుడు తన ప్రజలను రక్షిస్తాడు అని బోధించే లక్ష్యపాఠాన్ని ఉపయోగించండి.***

సృష్టికర్తయైన దేవుడు తన ప్రజలను కాపాడతాడు

**ఉపకరణం:** ఒక పిల్లవాడిని పూర్తిగా కప్పగలిగే ఒక దుప్పటి.

సృష్టికర్తయైన దేవునికి పాడే ప్రజలను సృష్టికర్తయైన దేవుడు దుష్టుడైన రాజు సైన్యంనుండి ఎలా కాపాడాడో, ఆ కథ మీకు గుర్తుందా?

అది ఎట్లా ఉంటుందో నేను మీకు చూపిస్తాను. ఒక పిల్లవానిని మీకు సహాయం చేయడానికి మీ పక్కకు వచ్చి నిలబడి, మీకు సహాయకుడిగా ఉండమని అడగండి.


**ఈ దుప్పటిని చూస్తున్నారా?** (పిల్లలకు చూపించడానికి దానిని పైకెత్తి పట్టుకోండి). పిల్లల జవాబు: ఔను.

ఆ తర్వాత మీకు సహాయకునిగా ఉన్న పిల్లవాని శరీరమంతా కప్పేవిధంగా ఆ దుప్పటిని అతనిమీద వేయండి.

మీ సహాయకుని అడగండి, '**దుప్పటి లోపల గాలి ఆడుతున్నట్లు నీకు అనిపిస్తుందా?**'
మీ సహాయకుని జవాబు: లేదు.

దుప్పటి మనల్ని కాపాడే సృష్టికర్తయైన దేవుడిలా ఉంది. సృష్టికర్తయైన దేవుడు తన ప్రేమతో మనల్ని కప్పి, చెడ్డ ఆత్మలనుండి, దుష్టశక్తులనుండి మనల్ని కాపాడతాడు.

# పాఠం 6



## బైబిలు కంఠస్థ వాక్యం ఆట

***సృష్టికర్తయైన దేవుడు తన ప్రజల్ని కాపాడతాడు అని బోధించే బైబిలు కంఠస్థ వాక్యాన్ని ఉపయోగించండి***

సృష్టికర్తయైన దేవునికే మరొక పేరు ప్రభువు అని వివరించండి.

సృష్టికర్తయైన దేవుడు తన ప్రజలను కాపాడతాడు

**నిర్గమ కాండం 14:14** *'మీరు ఊరకనే మౌనంగా ఉండటం తప్ప చేయాల్సిందేమీ లేదు. మీ పక్షంగా యెహోవా యుద్ధం చేస్తాడు.'*

**ఉపకరణాలు:** రాయటానికి నల్లబల్ల, సుద్దముక్క, లేదా రాయటానికి మన్ను, కర్రపుల్ల, లేదా రాయటానికి కాగితం, పెన్సిలు.

బైబిలు కంఠస్థ వాక్యాన్ని రాసి, చెబుతూ, పిల్లల్ని మీ తర్వాత పునరుక్తం చేయమని చెప్పండి. చదవటం ఎలాగో పిల్లలు ఇంకా నేర్చుకోకపోతే, బైబిలు కంఠస్థ వాక్యాన్ని రాయవలసిన అవసరం లేదు. బైబిలు కంఠస్థ వాక్యం పదాలు చెప్పండి.

**ఉపాధ్యాయుడు:** మీరు ఊరకనే. **పిల్లలు:** మీరు ఊరకనే. **ఉపాధ్యాయుడు:** మౌనంగా. **పిల్లలు:** మౌనంగా. **ఉపాధ్యాయుడు:** ఉండటం తప్ప. **పిల్లలు:** ఉండటం తప్ప. **ఉపాధ్యాయుడు:** చేయాల్సిందేమీ లేదు. **పిల్లలు:** చేయాల్సిందేమీ లేదు. **ఉపాధ్యాయుడు:** మీ పక్షంగా. **పిల్లలు:** మీ పక్షంగా. **ఉపాధ్యాయుడు:** యెహోవా. **పిల్లలు:** యెహోవా. **ఉపాధ్యాయుడు:** యుద్ధం చేస్తాడు. **పిల్లలు:** యుద్ధం చేస్తాడు.

అక్కడక్కడ మూడు పదాలను తుడిపివేయండి. అందరూ బైబిలు కంఠస్థ వాక్యాన్ని చెప్పగలిగేలా, ఒక బాలుడ్ని ఎంపిక చేసుకొని, లోపించిన పదాల్ని పూరించమనండి. మరో మూడు వేరే పదాలను తుడిపి వేయండి. అందరూ బైబిలు కంఠస్థ వాక్యాన్ని చెప్పగలిగేలా, ఒక బాలికను ఎంపిక చేసుకొని లోపించిన పదాల్ని పూరించమనండి.

## వాస్తవిక అన్వయింపు

***సృష్టికర్తయైన దేవుడు తన ప్రజల్ని కాపాడతాడు అని బోధించే వాస్తవిక అన్వయింపును ఉపయోగించండి***

మనకు ఎప్పుడైనా భయం కలిగినప్పుడు, మనం సృష్టికర్తయైన దేవునికి పాడవచ్చు, ఆయన మన భయాన్ని తీసివేస్తాడు. సృష్టికర్తయైన దేవుడు మనల్ని కాపాడడంవల్ల మనం శాంతిని పొందగలం. **ప్రార్థన:** సృష్టికర్తవైన దేవా! ఈ ప్రపంచంలోని చెడ్డ ఆత్మలు, దుష్టశక్తులనుండి నన్ను కాపాడుతున్నందుకు నీకు కృతజ్ఞతలు. నీవు నన్ను ప్రేమిస్తున్నందుకు నీకు కృతజ్ఞతలు. ఆమేన్.

# పాఠం 7



## ఒక్క బోధనాంశం

***సృష్టికర్తయైన దేవుడు నాకు జీవాన్ని ఇస్తాడు***

సృష్టికర్తయైన దేవుడు నాకు జీవాన్ని ఇస్తాడు

## బైబిలు కథ

***సృష్టికర్తయైన దేవుడు నాకు జీవాన్ని ఇస్తాడు అని బోధించే కథను ఉపయోగించండి.***

**శుభవార్త కథాపుస్తకం మూడు.** 28-32 పేజీలు. *గొఱ్ఱెలుకాసే పిల్లవాడు.*

**ఉపకరణాలు:** చిత్రాన్ని గీయటానికి నల్లబల్ల, సుద్దముక్క, లేదా చిత్రాన్ని గీయటానికి మన్ను, కర్రపుల్ల, లేదా చిత్రాన్ని గీయటానికి కాగితం, పెన్సిలు. పిల్లలకు ఒక గట్టి అట్ట లేదా గట్టి కాగితం, పెన్సిలు, తుడిపే రబ్బరు అవసరం.

చిత్రిస్తూ కథను చెప్పండి.



1, 2, 3 కథను ప్రారంభించండి...

గొఱ్ఱెలుకాసే ఒక పిల్లవాడిని నేను చూస్తున్నాను. అతని పేరు దావీదు.
దావీదు అబ్రాహాము కుటుంబస్థుడు.



చాలా ఏళ్లు గడిచాయి. గొఱ్ఱెలుకాసే పిల్లవాడైన దావీదు ఇప్పుడు రాజు అయ్యాడు.

రాజైన దావీదు సృష్టికర్తయైన దేవునికి పాడటం నేను వింటున్నాను.
'సృష్టికర్తవైన దేవా, నీవే నాకు సమస్తం.
సృష్టికర్తవైన దేవా, నీవు నాకు జీవాన్నిస్తావు.
సృష్టికర్తవైన దేవా, నీవు నాకు సమాధానాన్నిస్తావు.
సృష్టికర్తవైన దేవా, నీవు నన్ను రక్షిస్తావు.
సృష్టికర్తవైన దేవా, నీవు నన్ను కాపాడతావు.
సృష్టికర్తవైన దేవా, నీవు నన్ను ప్రేమిస్తావు.
సృష్టికర్తవైన దేవా, ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా నీవు నాతో ఉన్నావు.'





సృష్టికర్తయైన దేవుడు రాజైన దావీదుతో ఇలా అనటం నేను వింటున్నాను,
'నీ కుటుంబంద్వారా ప్రతి ఒక్కరిని ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా నేను రక్షిస్తాను.'


సృష్టికర్తయైన దేవుడు వస్తున్నాడు.

**పిల్లలను కథను చిత్రించమని చెప్పండి.**

# పాఠం 7







## అభినయ పాట

***సృష్టికర్తయైన దేవుడు నాకు జీవాన్ని ఇస్తాడు అని బోధించే అభినయ పాటను ఉపయోగించండి***

పక్షులన్నిటిన్ - దేవుండు చేసెను


చేసినట్టి దేవుని - ఇటుల స్తుతింతును

నాలోని జీవమంతటిన్ - దేవుండు చేసెను

చేసినట్టి దేవుని - ఇటుల స్తుతింతును

మెరిసే నక్షత్రాలను - దేవుండు చేసెను

చేసినట్టి దేవుని - ఇటుల స్తుతింతును.




## లక్ష్యపాఠం

***సృష్టికర్తయైన దేవుడు నాకు జీవాన్ని ఇస్తాడు అని బోధించే లక్ష్యపాఠాన్ని ఉపయోగించండి***

**ఉపకరణం:** బూర.

బూరను నేలమీద పడవేయండి. 'గాలి లేనప్పుడు ఈ బూర ఎలా ఉందో చూడండి. అది కదలదు, అది ఏమీ చేయదు. ఇప్పుడు గమనించండి' అని పిల్లలకు చెప్పండి.'

బూరలో గాలి ఊది, దానిలోనుండి ఏ విధంగాను గాలి తప్పించుకు పోకుండా దాని చివర ముడివేసి కట్టండి. 'నేను ఎలా బూరలోకి గాలిని ఊదానో చూడండి. ఇప్పుడు బూర కదులుతుంది, నాట్యం చేస్తుంది. సృష్టికర్తయైన దేవుడు మొదటి పురుషున్ని మరియు స్త్రీని సృష్టించినప్పుడు ఆయన తన జీవపు ఊపిరిని వారిలోనికి ఊదాడు, వారు సజీవులయ్యారు. సృష్టికర్తయైన దేవుడు మనకు జీవాన్నిస్తాడు.'



## బైబిలు కంఠస్థ వాక్యం ఆట

***సృష్టికర్తయైన దేవుడు నాకు జీవాన్నిస్తాడు అని బోధించే బైబిలు వాక్యాన్ని ఉపయోగించండి***

సృష్టికర్తయైన దేవునికే మరొక పేరు ప్రభువు అని వివరించండి.

**కీర్తన 23:6** *'నా మిగిలిన జీవితం అంతా మేలు, కరుణ (సృష్టికర్తయైన దేవుడు) నాతో ఉంటాయి. మరియు నేను ఎల్లకాలం యెహోవా ఆలయంలో నివసిస్తాను.'*

# పాఠం 7

### పదాలులేని పోటీ

పిల్లల్ని రెండు జట్టులుగా చేయండి. మొదటి జట్టును వారి నాయకుడ్ని ఎంపిక చేసుకోమని చెప్పండి. మొదటి జట్టు నాయకుడు ముందుకు వస్తాడు. ఆ మొదటి జట్టు నాయకుడికి బైబిలు కంఠస్థ వాక్యంలోని 'నా మిగిలిన జీవితం అంతా నీ (సృష్టికర్తయైన దేవుని) మేలు, కరుణ నాతో ఉంటాయి,' అనే మొదటి భాగాన్ని చెప్పండి. ఇతర పిల్లలెవ్వరినీ విననివ్వకండి. బైబిలు కంఠస్థ వాక్యాన్ని మొదటి జట్టు నాయకుడిని నటించమనండి (మాట్లాడకుండా). మొదటి జట్టులోని పిల్లల్ని ప్రయత్నించి ఆ వాక్యాన్ని ఊహించమనండి.

కొద్దిసేపటి తర్వాత మొదటి జట్టు ఆ వాక్యాన్ని ఊహించలేకపోతే, రెండవ జట్టు పిల్లల్ని ప్రయత్నించి ఊహించమనండి. కొద్ది సేపటి తర్వాత రెండవ జట్టు ఆ వాక్యాన్ని ఊహించలేకపోతే, పిల్లలు ఊహించటానికి సహాయకరంగా ఏవైనా సూచనలు ఇవ్వండి.

మీరు పిల్లలకు ఆ వాక్యం చెప్పిన తర్వాత, లేదా వారు సరిగా ఊహించిన తర్వాత, రెండవ జట్టు నాయకుడు ముందుకు వస్తాడు. ఆ రెండవ జట్టు నాయకుడికి బైబిలు కంఠస్థ వాక్యంలోని 'మరియు నేను ఎల్లకాలం యెహోవా (సృష్టికర్తయైన దేవుని) ఆలయంలో నివసిస్తాను' అనే రెండవ భాగాన్ని చెప్పండి. ఇతర పిల్లల్ని విననివ్వకండి. రెండవ జట్టు నాయకుడ్ని ఆ బైబిలు కంఠస్థ వాక్యాన్ని నటించమనండి (మాట్లాడకుండా). రెండవ జట్టు పిల్లల్ని ప్రయత్నించి ఆ వాక్యాన్ని ఊహించమని చెప్పండి.

కొద్ది సేపటి తర్వాత రెండవ జట్టు పిల్లలు ఆ వాక్యాన్ని ఊహించి చెప్పలేకపోతే, మొదటి జట్టు పిల్లల్ని ప్రయత్నించి ఊహించమనండి. కొద్ది సేపటి తర్వాత మొదటి జట్టు పిల్లలు ఊహించలేక పోతే, పిల్లలు ఊహించటానికి సహాయకరంగా ఏవైనా సూచనలు చెప్పండి.

మీరు పిల్లలకు ఆ వాక్యం చెప్పిన తర్వాత, లేదా వారు సరిగా ఊహించిన తర్వాత, పిల్లల్ని బైబిలు కంఠస్థ వాక్యాన్ని చెప్పమని చెప్పండి.

## వాస్తవిక అన్వయింపు

***సృష్టికర్తయైన దేవుడు నాకు జీవాన్నిస్తాడు అని బోధించే వాస్తవిక అన్వయింపుని ఉపయోగించండి.***

సృష్టికర్తయైన దేవుడు నాకు జీవాన్ని ఇస్తాడు

సృష్టికర్తయైన దేవుడు మనకు జీవాన్ని ఇస్తాడు. మనం ఆయనకే పాడతాము, ఎందుకంటే ఆయన మనకు జీవాన్నిస్తాడు.

**ప్రార్థన:** సృష్టికర్తవైన దేవా! నీవు నన్ను ప్రేమిస్తున్నందుకు, జీవాన్ని నాలోనికి ఊదినందుకు నీకు కృతజ్ఞతలు. నీ మేలు, కరుణ ఎప్పటికి, ఎల్లప్పటికి నాతో ఉన్నందుకు నీకు కృతజ్ఞతలు. ఆమేన్.

**బహుమతి:** శుభవార్త కథాపుస్తకం మూడును ప్రతిపిల్లవానికి వారి సొంత ప్రతిని ఇవ్వండి. వారి శుభవార్త కథాపుస్తకం మూడు ప్రతిని చదవటానికి ప్రతి పిల్లవానికి సహాయపడండి.